## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIII/34/2022**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 30.04.2022 (శనివారం) నుండి 04.05.2022 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 39-44 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23-29 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40-46 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 22-29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## హెచ్చరిక:

- రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలోని ఉత్తర, వాయువ్య జిల్లాలో (ఆదిలాబాద్, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల్, నిర్మల్) వడగాలులు వీచే అవకాశాలు ఉన్నాయి.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

### వరి

- వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పంటకోత, నూర్పిడి, ధాన్యము నిల్వ చేయుట మొదలగు పనులను చేసుకోవలెను.

### కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- మిరపలో తామరపురుగు పూతను ఆశించడమైనది. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో పండు ఈగ గమనించడమైనది. నివారణకు, ప్లాస్టిక్ పళ్ళెంలో 2 మి.లీ. మిథైల్ యూజినాల్ మరియు 3 గ్రా. కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను లీటరు నీటికి కలిపి తోటలో వేలాడదీసినచో పురుగులు మందు నీటిలో పడి చనిపోతాయి.
- మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉధృతి గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును + 2.5 మి.లీ వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కోళ్ళు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు టీకాలు వేయించాలి.
- కోళ్ళు వేడి వాతావరణాన్ని తట్టుకొనుటకు షెడ్లల్లో ఫ్యాన్లను మరియు ఫాగార్స్ ను అమర్చి షెడ్లపై వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లను అమర్చాలి. కోళ్ళు ఎక్కువ మోతాదులో తినుటకు అనుగుణంగా మెత్తటి దానాను పెట్టి త్రాగుటకు చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

## పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
- గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
- ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231

# PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**Bulletin No. XXXIII/34/2022**

# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

## FROM DATE: 30.04.2022 (Saturday) TO 04.05.2022 (Wednesday)

**Grameen Krishi Mausam Seva (GKMS Project)**

## INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 39-44$^0$C and 23-29$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 40-46$^0$C and 22-29$^0$C respectively.

## Warnings:

- Heat wave conditions likely to prevail at isolated pockets in Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal districts of Telangana during next five days.

## Weather based Agromet Advisories

### Rice

- Harvesting, Threshing, Storage of grain etc operations in paddy may be carried out by observing the weathering conditions.

### Vegetables

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Prevailing weather conditions are congenial for Leaf spot in vegetable crops. To control, spray Carbendazim @ 1 g or Propiconazole @1 ml per liter of water twice in 15 days interval.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- Incidence of Chilli flower thrips is noticed. To control, spay Fipronil @ 2 ml per liter of water.

### Mango

- Prevailing weather conditions are congenial for the incidence of fruit fly in mango. To trap the flies in the container, hang the plastic containers with mixture of methyl eugenol @ 2 ml + Carbofuran 3G @ 3g per litre of water in the orchard.

- Incidence of Hoppers, Mealy Bugs and Scale Insects are noticed in Mango due to recent rains. To control, spray Imidachloprid @ 0.3 ml + Neem oil @ 2.5 ml per liter of water.

**Poultry**

- Prevailing weather conditions are congenial for the occurrence of Ranikhet disease in poultry. To prevent the diseases, vaccinate the birds.
- Protect the poultry birds by arranging fans and foggers in sheds, cover the sheds with paddy straw and arrange sprinklers. Feed with wet mash to increase the feed intake and provide cool water for drinking.

**Livestock**

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET, sheep pox and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals

**Senior Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**